నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

శుక్రవారం 3 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 3, 2023 | MEDAK | పేజీలు PAGES : 12



చేగుంటలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తన్నీరు హరీశ్‌రావు

- ఉదయం 11 నుంచి 3గంటల వరకు అవకాశం
- నామినేషన్ల దాఖలుకు ఈనెల 10వ తేదీ చివరి రోజు
- మెదక్ జిల్లాలో 4,37,015 మంది ఓటర్లు
- మెదక్, నర్సాపూర్ ఆర్వోలు ఏర్పాట్లు
- రిటర్నింగ్ అధికారి కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణ
- జిల్లాలో 579 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు



కేవైసీ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ రోహిణిప్రియదర్శిని

# నామినేషన్లకు వేళాయె..

మధ్య పేజీల్లో..

## నేటినుంచి శాసనసభ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ

శాసనసభ ఎన్నికల్లో కీలకమైన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నేటి నుంచి ప్రారంభం కానున్నది. ఇందుకోసం ఎన్నికల రిటర్నింగ్ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. మెదక్ జిల్లాలోని నర్సాపూర్, మెదక్ నియోజకవర్గ కేంద్రాల్లోని రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల్లోపు నామినేషన్లు స్వీకరిస్తారు. నామినేషన్లు దాఖలు చేయడానికి ఈనెల 10 చివరి తేది. స్క్రూటినీ 13న, నామినేషన్ల ఉప సంహరణ 15, పోలింగ్ ఈనెల 30న జరగనున్నది. డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాలు వెలువడుతాయి. ఎన్నికల రిటర్నింగ్ అధికారుల సమక్షంలోనే అభ్యర్థులు నామినేషన్లు సమర్పించాల్సి ఉంటుంది. ఆర్వో కార్యాలయాల వద్ద వంద మీటర్ల దూరంలో బారికేడ్లు, సహాయక కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో మొత్తం 579 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందులో మెదక్‌లో 274, నర్సాపూర్‌లో 305 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. జిల్లాలో మొత్తం ఓటర్లు 4,37,015 మంది ఉన్నారు. – మెదక్, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

### నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం

- జిల్లాలో రెండుచోట్ల 'నామినేషన్' కేంద్రాలు
- ఎన్నికల నియమావళి పక్కాగా అమలు
- ఇప్పటి వరకు రూ. 1.41 కోట్ల నగదు పట్టివేత
- 26790 లీటర్ల మద్యం స్వాధీనం
- ఫిర్యాదులు 1950 టోల్‌ఫ్రీ నెంబర్‌కు చేయాలి
- సీ విజిల్ యాప్‌లోనూ ఫిర్యాదు చేయవచ్చు
- ఓటింగ్ వంద శాతం పెంచేందుకు అవగాహన కల్పిస్తున్నాం
- ఓటర్లు ప్రలోభాలకు గురికావద్దు
- మెదక్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా



8

# అన్ని సర్వేలు బీఆర్ఎస్ వైపే..

## తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో కార్యకర్తలు పనిచేయాలి

- మూడోసారి కూడా ముఖ్యమంత్రి కేసీఆర్
- ప్రతి ఇంటి మీద గులాబీ జెండా ఎగరాలి
- బీజేపీ డకౌట్.. కాంగ్రెస్ రన్ ఔట్
- కాంగ్రెస్ చెప్పే ఐదు గంటల కరెంట్‌తో ఎవుసం సాగుతుందా?
- దయాగుణం ఉన్న ప్రభాకరన్నకు అండగా ఉండాలి
- కేసీఆర్ రైతుబంధు ఇచ్చిన దేవుడు
- సిద్దిపేటతో పాటు దుబ్బాకకు అర్ధరాత్రి అయినా అండగా ఉంటా
- చేగుంటలో రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు

మధ్య పేజీల్లో..

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో ఎన్నికల్లో కార్యకర్తలు పనిచేసి దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి అండగా ఉండి, భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. గురువారం చేగుంట మండలంలోని వడియారం ఎస్ఎల్‌వీఎన్ గార్డెన్‌లో దుబ్బాక నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలు, బూత్ కమిటీ అధ్యక్షులు, ఓటర్ల ఇన్‌చార్జిలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చీమకు కూడా హానిచేయని ప్రభాకర్‌రెడ్డి కత్తి పోటుకు గురికావడం బాధాకరమన్నారు. ఆపదలో ఉన్న ప్రభాకర్‌రెడ్డికి అండగా ఉండి మీరే ఆయనలాగా పనిచేయాలన్నారు. – చేగుంట, నవంబర్ 2.



చేగుంట మండల కేంద్రంలో పార్టీ సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ కార్యకర్తలు

## అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

- ఊరూరా బీఆర్ఎస్‌కు అపూర్వ ఆదరణ
- నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి
- కేసీఆర్ మూడోసారి సీఎం పక్కా
- ఒక్క తప్పుచేస్తే యాభై ఏండ్లు వెనక్కి
- భారీ మెజార్టీతో బీఆర్ఎస్ గెలుపు ఖాయం
- నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

8



కొల్చారం మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి



ఆర్కెలలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

## సంక్షేమ బీఆర్ఎస్‌కు ఓటేయాలి

- కాంగ్రెస్‌తో కరెంట్ కష్టాలు తప్పవు
- దేశంలో 24 గంటలు కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ
- అన్ని వర్గాల వారిని బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదరిస్తున్నది
- రౌడీయిజాన్ని సహించం
- మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

2